విశాలాంధ్ర
విజయనగరం
ఆదివారం 31, మార్చి 2024

దివ్యాంగుల పాశుల కోసం దరఖాస్తుల స్వీకరణ

విశాలాంధ్ర-గజపతినగరం: దివ్యాంగుల పాసులు కోసం దరఖాస్తులను శనివారం స్థానిక ఎంపీడీవో ఆఫీసులో ఎస్ కోట ఆర్టీసీ డిపో సూపరింటెండెంట్ చుక్క వెంకట్రావు రాయితీ పాసుల కోసం దరఖాస్తులను స్వీకరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గము పరిధిలోని అన్ని మండలాల నుంచి దివ్యాంగుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నామని తెలిపారు. మండలాల నుంచి దివ్యాంగుల దరఖాస్తులు స్వీకరిస్తున్నాము అని తెలిపారు దరఖాస్తులను పరిశీలించి మూడు సంవత్సరాలు చెల్లుబాటు అయ్యే విధంగా పాసులు మంజూరు చేస్తామన్నారు.

అభివృద్ధి చేస్తున్న ప్రభుత్వాన్ని ఆదరించండి

- అభివృద్ధి సంక్షేమ రెండు కళ్ళు
- ఈ ప్రభుత్వానికి అర్హత ప్రామాణికంగా పథకాల పంపిణీ
- మంత్రి బొత్స సత్యనారాయణ

విశాలాంధ్ర-చీపురుపల్లి: రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తున్న వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని ఆదరించాలని మంత్రి బొత్స సత్యనారాయణ కోరారు. మే 13న జరగనున్న అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికల పర్యటనలో ప్రచారంలో భాగంగా మండలంలో పెదనడిపల్లి గ్రామంలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రాన్ని వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిందన్నారు. జగన్మోహన్ రెడ్డికి అభివృద్ధి సంక్షేమం రెండు రెండు కళ్ళు అన్నారు. సంక్షేమ పథకాల అమలులో అర్హత ప్రామాణికంగా తీసుకున్నామే తప్ప ఏ పార్టీ వాడు అని చూడ లేదు అన్నారు. పార్టీలు కతీతంగా సంక్షేమ పథకాలు అమలు చేశామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పదాలను అందజేసేందుకు సచివాలయ వ్యవస్థను వాలంటీర్ వ్యవస్థను ప్రవేశపెట్టి నిష్పక్షపాతంగా నిస్వార్థముగా అవినీతి రహితంగా పథకాలను ప్రజల చెంతకు చేరుస్తున్నామని ఆయన అన్నారు. దేశంలోనే జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సచివాలయ వ్యవస్థ వాలంటీర్ వ్యవస్థ గొప్ప కార్యక్రమాలుగా నిలిచాయి అన్నారు. రానున్న అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యే ఎంపీలను అత్యధిక మెజా రిటీ తో గెలిపించాలని ఆయన కోరారు. అనంతరం. తెలుగుదేశం పార్టీకి చెందిన పలువురు కార్యకర్తలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న వారిని మంత్రి బొత్స వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కండువా వేసి స్వాగతం పలికారు. చీపురుపల్లి మండలం పెదనడిపల్లి గ్రామములో ఎన్నికల ప్రచారంలో పాల్గొని గత్సలవలస గ్రామంలో టిడిపి నుండిలి లివై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ లోకిలి లిచేరిన వారికి పార్టీ కండువాలు వేసి పార్టీలోకి రాష్ట్ర మంత్రి బొత్స లిసత్యనారాయణ (సత్తిబాబు) ఆహ్వానిం చారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మీసాల వరహాలు నాయుడు జడ్పిటిసి వలే రెడ్డి శిరీష నాయుడు మండల పార్టీ అధ్యక్షుడు వలిరెడ్డి శ్రీనివాస నాయుడు పార్టీ నాయకుడు ఇప్పిలి అనంతం విజయనగరం జిల్లా యువజన విభాగం ఉపాధ్యాక్షులు బెల్లానా వంశీకృష్ణ, దన్నాన జనార్ధన బెవర ఉమాకుమారి చీపురుపల్లి మండల పార్టీ నాయకులులి లికార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

అర్హత గల గిరిజనులకు ఉపాధి పనులు తక్షణమే కల్పించాలి

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పురం అప్పారావు

విశాలాంధ్ర-శృంగవరపుకోట : పనికి అర్హత ఉన్న ప్రతి ఒక్క గిరిజనుడికి జాబ్ కార్డు అందించి ఉపాధిహామీ పథకం పనులను తక్షణమే కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం (సీపీఐ అనుబంధం) జిల్లా ప్రధాన కార్యదర్శి పురం అప్పారావు డిమాండ్ చేశారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ ప్రకాశరావుని పురం అప్పారావు కలిసి శనివారం వినతిపత్రం సమర్పించారు. అనంతరం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మండలం లోని గాదెల్లోవ, బొడ్డపాడు, లక్ష్మీపురం, మెట్టపాలెం తదితర గ్రామాల గిరిజనులకు 2021, 2022, 2023 సంవత్సరాల నుండి ఉపాధిహామీ పనులు కల్పించలేదని ఆవేదన వ్యక్తంచేశారు. ఇదే అంశంపై మార్చి 12వ తేదీన ఎంపీడీఓ కార్యాలయ అధికారులను కలిసి గోడు వెళ్లబోసుకున్నామని, అయినప్పటికీ నేటికీ ఫలితం లేకుండా పోయిందని వాపోయారు. జూనియర్ అసిస్టెంట్ ని కలిస్తే ఎంపీడీఓ ఎన్నికల విధుల్లో ఉన్నారని, సంబంధిత ఏపీఓకు వినతిపత్రం సమర్పించి ఉపాధి పనులు కల్పించేలా చూస్తామని చెప్పారన్నారు. ఏప్రిల్ 1వ తేదీ నాటికి పై గ్రామాల గిరిజనులకు పనులు కల్పించి ఆదుకోవాలని మండల ఎంపీపీ సోమేశ్వరరావు సంబంధిత ఫీల్డ్ అసిస్టెంట్‌తో మాట్లాడి హెచ్చరించా రన్నారు. ఈ దఫా పై గిరిజన ప్రాంతాల గిరిజనులకు పనులు కల్పించకుంటే ఎంపీడీఓ కార్యాలయం ముందు బైటాయింపు వంటి నిరసన ప్రదర్శనలు చేపడతామని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పురం అప్పారావు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కండిపల్లి భీముడు, నాయకులు సోమయ్య, సన్యాసి, గోవిందు తదితరులు పాల్గొన్నారు.

66 మద్యం సీసాలతో మహిళ అరెస్టు

విశాలాంధ్ర-బొబ్బిలి: స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో సీఐ డివి మురళీధర్ ఆధ్వర్యంలో బొబ్బిలి మండలం, కారాడ గ్రామం లో మద్యం అమ్మకాలు జరుపుతున్నారని స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు ఎస్సై వి రామారావు, సిబ్బందిదాడులు నిర్వహించగా కారాడ గ్రామానికి చెందిన ఈదుబిల్లి పార్వతి 60 క్వార్టర్స్ 6 ఫుల్ సీసాలు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి మహిళను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. ఈ దాడుల్లో సిబ్బంది ఎల్.తిరుపతిరావు, హెచ్‌సి బి.మాధవి దేవి, ఇసిలు బి.ఆదినారాయణ, వై.సరస్వతిలు పాల్గొన్నారు.

యువత, పట్టణ ప్రాంత ప్రజలు ఓటు వేసేందుకు ముందుకురావాలి

జాయింట్ కలెక్టర్ కార్తీక్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : పట్టణ ప్రాంతాల్లో ఓటుహక్కు వినియోగించుకుంటున్న వారి శాతం తక్కువగా వుంటోందని, దీనితోపాటు యువత కూడా ఓటువేసేందుకు ఆసక్తి చూపడం లేదని ఈ వర్గాల వారు వచ్చే సాధారణ ఎన్నికల్లో పెద్ద ఎత్తున ముందుకు వచ్చి తమ ఓటుహక్కు వినియోగించుకోవాలని జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్ విజ్ఞప్తి చేశారు. నగరంలోని యువ ఓటర్లు, పట్టణ ప్రజలకు ఓటుహక్కు వినియోగించుకోవలసిన ఆవశ్యకతపై అవగాహన కల్పించే నిమిత్తం ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో స్వీప్ కార్యక్రమంలో భాగంగా శనివారం నిర్వహించిన రెండు కిలోమీటర్ల పరుగులో జె.సి. పాల్గొన్నారు. స్థానిక కోట జంక్షన్ నుంచి ప్రారంభమై రాజీవ్ స్టేడియం వరకు జరిగిన పరుగులో ట్రైనీ సహాయ కలెక్టర్ బి.సహాదిత్ వెంకట్ త్రివినాగ్, మునిసిపల్ కమిషనర్ ఎం.ఎం.నాయుడు, హౌసింగ్ పి.డి. శ్రీనివాస్, డి.ఎస్.డి.ఓ. వెంకటేశ్వరరావు, నెహ్రూ యువ కేంద్రం అధికారి ఉజ్వల్, నగర యువత, ఎన్.సి.సి. క్యాడెట్లు క్రీడాకారులు ఈ పరుగులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ మనదేశంలో యువత అధికంగా వున్నారని, ముఖ్యంగా కొత్తగా ఓటరుగా నమోదైన యువత ఓటు విలువ తెలుసుకొని దానిని వినియోగించుకోవడం ద్వారా దేశ ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములు కావాలన్నారు. ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్‌లో సార్వత్రిక ఎన్నికలు ఒక పెద్ద పండుగ వంటివని, ఇందులో ప్రతిఒక్కరూ పాల్గొనాల్సి వుందన్నారు. అందరి భాగస్వామ్యంతోనే ప్రజాస్వామ్యం పరిపుష్టమవుతుందన్నారు.

ఆరోగ్య సురక్ష కార్యక్రమంనకు అనూహ్య స్పందన

సుమారు 250 రోగులుకు వైద్య పరీక్షలు

విశాలాంధ్ర-మెరకముడిదాం: మెరకముడిదాం మండలం గాతాడ గ్రామం లో శనివారం నాడు జరిగిన ఆరోగ్య సురక్ష కార్యక్రమంనకు రోగులు, ప్రజలు నుండి అనూహ్య స్పందన లభించింది. ఉదయం తొమ్మిది గంటలకు ప్రారంభం అయిన ఆరోగ్య సురక్ష శిభిరాని కి ఒకేసారి అధిక సంఖ్యలో రోగులు హాజరు అయ్యారు. శిభిరంలో సుమారు 250 మంది రోగులుకు వైద్యాధికారిని, పూజా, ఫిజీషిన్ సుచరిత, రకాలు వ్యాధులకు సంబంధించిన పరీక్షలు నిర్వహించారు.అనంతరం రోగులకు అవసరం అయిన మేరకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. శిభిరానికి హాజరు అయిన రోగులుకు అసౌకర్యం కలుగకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశారు. పేదలు, రోగులు కోసం ఇంటి ముంగిటకే వైద్యసేవలు అందించాలన్న సదుద్దేశ్యం తో ప్రభుత్వం ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సి హెచ్ ఓ రామారావు ఏఎన్ఎమ్ లు,ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

అనధికార భవన నిర్మాణంపై ఫిర్యాదు

విశాలాంధ్ర-నెల్లిమర్ల: నెల్లిమర్ల నగర పంచాయతీలో నిర్మిస్తున్న అనధికార భవనంపై ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు మున్సిపల్ అధికారులకు శనివారం ఫిర్యాదు చేశారు. పట్టణ పరిధిలోని మొయిద జంక్షన్లో ఉన్న సినిమా థియేటర్ వద్ద అనధికారికంగా ఆరు అంతస్థుల భవనాన్ని నిర్మిస్తున్నారని విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ జానా ప్రసాద్, కౌన్సిలర్లు మైపాడ ప్రసాద్, మొయిద శ్రీనివాసరావు, పొంద్రంకి సత్యవతి, వైసీపీ జిల్లా కార్యదర్శి గంటా సతీష్ తదితరులు కమిషనర్ పి బాలాజీ ప్రసాద్ దృష్టికి తీసుకెళ్లారు. అక్రమ కట్టడం విషయమై టౌన్ ప్లానింగ్ అధికారులకు ఇప్పటికే పలుమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని చెప్పారు. ఒకవేళ సదరు భవన నిర్మాణానికి అనుమతి ఇస్తే, ఏ విధంగా ఇచ్చారో లిఖితపూర్వకంగా తెలియజేయాలని కోరారు. అలాగే నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న సదరు భవన యజమానులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు కమిషనర్ కు వినతిపత్రం అందజేశారు. ఫిర్యాదు చేసిన వారిలో వైసీపీ నాయకులు పొంద్రంకి సత్యవతి, పైల మురళి ఉన్నారు.

టిడిపి సూపర్ సిక్స్ పథకాలు రాష్ట్ర ప్రజలకు గొప్ప ఆదరణ

సాలూరు నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గుమ్మడి సంధ్యారాణి

విశాలాంధ్ర-మెంటాడ: టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలు రాష్ట్ర ప్రజలకు గొప్ప ఆదరణ అని టిడిపి పోలీట్ బ్యూరో సభ్యురాలు సాలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గుమ్మడి సంధ్యారాణి అన్నారు. శనివారం గుర్రమ్మ వలస ,బుచ్చి రాజు పేట గ్రామలలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చలుమూరి వెంకట్రావు ఆధ్వర్యంలో సూపర్ సిక్స్ పథకాలపై ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు విడుదల చేసిన బయోపిక్ అభివృద్ధి కార్యక్రమాలు కు సంబంధించిన పుస్తకాలు సూపర్ సిక్స్ గురించి ఇంటింటికి తిరిగి ప్రజలకు అవగాహన కల్పిస్తూ రాక్షస పాలనకు సమర గీతం పాడే సమయం వచ్చిందని మండల ప్రజల ఆదరణను చూస్తే సంతోషంగా ఉందని ఇదే సంతోషంతో తెలుగుదేశం పార్టీని గెలిపించాలని ఆమె కోరారు. రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ఏర్పడితే ఏం జరుగుతుంది అని ప్రజలకు తెలియజేస్తూ గత ఐదు సంవత్సరాలలో ఈ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఏమి నష్టపోయామని ప్రజలకు కళ్ళకు కట్టినట్లుగా వివరిస్తూ ఇంటింటికి ప్రచారం చేస్తూ ప్రచారంలో ముందుకు సాగారు. 15 సంవత్సరాలుగా రాజన్నదొరకు ఓటు వేసి ఎమ్మెల్యే గెలిపించి ఎంతో నష్టపోయామని ఆయన నియోజకవర్గానికి చేసింది ఏమీ లేదని మరల ఓటు వేసి గెలిపిస్తే ఒరిగేదేమీ ఉండదని ఆమె అన్నారు. మీ ఇంటి ఆడపడుచు గా ఈసారి ఒక అవకాశం ఇవ్వండి ఓటు వేసి ఎమ్మెల్యే గా నన్ను గెలిపించండనీ ఆమె కోరారు. ఈ మండలాన్ని ఎంతో అభివృద్ధి చెందే విధంగా తీర్చి దిద్దుతానని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో గెద్ద అన్నవరం గొర్లెముసలి నాయుడు పెద మేడపల్లి ఎంపీటీసీ రెడ్డి ఎర్రినాయుడు సిరిపురం గురు నాయుడు బుచ్చిరాజుపేట సర్పంచ్ తాడ్డి తిరుపతి గెద్ద కాశీ మరియు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జనసేన నాయకులు ఎన్డీఏ నాయకులు మహిళలు గ్రామ పెద్దలు మండలంలో నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాలు అందించిన జగన్మోహన్‌రెడ్డిని ఆశీర్వదించండి

ఎమ్మెల్యే శంబంగి

విశాలాంధ్ర-బొబ్బిలి: రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజలకు అందించిన సంక్షేమ అభివృద్ధి పథకాలు అవినీతి రహిత పాలన అందించి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన జగన్మోహన్ రెడ్డి వైకాపా ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి రావడానికి ప్రజలకు ఫ్యాను గుర్తుకు ఓటు చేయాలని అందుకు ప్రతి వైకాపా కార్యకర్త నాయకులు అభిమానులు కృషి చేయాలని ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన్న అప్పలనాయుడు పిలుపునిచ్చారు. శనివారం నియోజకవర్గం పరిధి పురపాలక సంఘం పరిధిలో 13, 15, 16, 18, 19 వార్డుల వారీగా బూత్ స్థాయి నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. రాబోయే సార్వత్రిక ఎన్నికలలో పార్టీ అనుసరించాల్సిన వ్యూహాల మీద నాయకులకు, కార్యకర్తలకు,పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందించిన సంక్షేమ పథకాల గురించి ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు చేసిన అభివృద్ధి గురించి నియోజకవర్గం లోని ప్రతి గడపకు తెలియపరచాలని, కష్టపడి పనిచేసి రాబోయే ఎన్నికల్లో పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని నాయకులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరులు శంబంగి వేణుగోపాల్ నాయుడు, వైకాపా వార్డు ఇన్చార్జీలు పాల్గొన్నారు.

సీఎంగా చంద్రబాబును ఎమ్మెల్యేగా తనను గెలిపించండి

జనసేన బిజెపి టిడిపి టిడిపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బేబినాయన

విశాలాంధ్ర-బొబ్బిలి : 2024 సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం పట్టణంలో 4వ వార్డులో తెలుగుదేశం-జనసేన-బిజెపి పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బేబినాయన గడప గడపకి వెళ్లి ప్రచారం చేశారు. సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే గా తనను ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ను అధిక మెజారిట గెలిపించాలనికోరారు. కార్యక్రమంలో ,జనసేన పార్టీ ఇంచార్జ్ గిరడ.అప్పలస్వామి ,భారతీయ జనతా పార్టీ కన్వీనర్ మరిశర్ల.రామారావు నాయుడు, 4వ వార్డు మాజీ కౌన్సిలర్ పసుమర్తి మణి, కౌన్సిలర్ ప్రతినిధి పసుమర్తి గౌరి ,వార్డు ఇంచార్జ్లు నారంశెట్టి మున్నా, మజ్జి.రామకృష్ణ ,పిట్టల రాజు, ఉంగరాల అప్పలరాజు, పట్టణ అధ్యక్షులు రాంబార్కి శరత్‌బాబు, రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి అల్లాడ భాస్కరరావు, మాజీ ఏఎంసీ చైర్మన్ పువ్వల శ్రీనివాసరావు, పట్టణ ఫ్లోర్ లీడర్ గెంబలి శ్రీనివాసరావు ,పట్టణ మహిళా అధ్యక్షురాలు బర్లి.శ్రీదేవి, వాణిజ్య విభాగం అధ్యక్షులు నుంకరి.సాయిరమేష్, జనసేన పార్టీ నాయకులు లంక.రమేష్ ,పెద్దింటి.మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

అంతర జిల్లా చెక్‌పోస్టు, పోలింగు కేంద్రాల వద్ద ఎస్పీ దీపిక భద్రత చర్యల పర్యవేక్షణ

విశాలాంధ్ర-బొబ్బిలి: మేనెల 13న జిల్లాలో జరగబోవు సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన చెక్ పోస్టులు, పోలింగు కేంద్రాల వద్ద జిల్లా పోలీసుశాఖ చేపట్టిన భద్రత చర్యలను శనివారం జిల్లా ఎస్పీ ఎం.దీపిక ఆకస్మికంగా పర్యవేక్షిం చారు. బొబ్బిలి అసెంబ్లీ నియోజక వర్గ పరిధిలోని పాత బొబ్బిలి జంక్షను వద్ద ఏర్పాటు చేసిన అంతర జిల్లా చెక్ పోస్టును జిల్లా ఎస్పీ ఎం. దీపిక ఆకస్మికంగా సందర్శించి, పోలీసు సిబ్బంది చేపడుతున్న వాహన తనిఖీలను పరిశీలించారు. ఇరు జిల్లాల మధ్య వచ్చి, పోయే వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించాలని, వాహనాల వివరాలను రిజిష్టరులో నమోదు చేయాలన్నారు. ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు వివిధ రాజకీయ పార్టీలు తరలించే మద్యం, నాటుసారా, గంజాయి, నగదు, ప్రోత్సాహక బహుమతులు, చీరలు, వాచీలు వంటి ఇతర వస్తువుల అక్రమ రవాణను నియంత్రించాలన్నారు. వాహన తనిఖీల్లో అక్రమ రవాణకు వినియోగించే వాహనాలను, వస్తువులను సీజ్ చేయాలని, ఆయా వస్తువులను తరలించేందుకు బాధ్యులను గుర్తించి, వారిపై కేసులు నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం, జిల్లా ఎస్పీగారు బొబ్బిలి అసెంబ్లీ నియోజక వర్గ పరిధిలోని మెట్టవలస, పారాది పోలింగు కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించి, పోలింగు కేంద్రాలవద్ద భద్రత ఏర్పాట్లను పరిశీలించారు. పోలింగు తేదీన పోలింగు కేంద్రాలకు 100 మీటర్లు పరిదిలో ఓటు హక్కు వినియోగించుకొనే వారు మినహా ఇతరులెవ్వరూ కూడా ఆయా ప్రాంతంలో లేకుండా భద్రత ఏర్పాటు చేయాలన్నారు. పోలింగు కేంద్రాల వద్ద ఇప్పటి వరకు చేపట్టిన భద్రత చర్యలను బొబ్బిలి డిఎస్పీ పి.శ్రీనివాసరావు, సిఐ ఎం.నాగేశ్వరరావులు జిల్లా ఎస్పీ కి వివరించారు.ఈ ఆకస్మిక తనిఖీల్లో డిఎస్పీ పి.శ్రీనివాసరావు, సిఐ ఎం.నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు





విశాలాంధ్ర-మెంటాడ: 30 గ్రామాల్లో స్వచ్ఛంద సంస్థల సహాయ సహకారాలతో వెలసిన గ్రామీణ గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలుగా నిలుస్తున్నాయని అమ్మ స్వచ్ఛంద సంస్థ అధినేత చౌక్కా సన్యాసినాయుడు అన్నారు మండలంలోని గుర్ల తమ్మిరాజుపేట గ్రామంలో స్వర్గీయులు చౌక్కాకురామయ్యమ్మ పేరుతో గ్రంథాలయం యస్.ఆర్.ఐ సిరిపురం కృష్ణ మూర్తి చేతులు మీదుగా ప్రారంభోత్సవం జరిగినది .ప్రతి విద్యార్థి విజ్ఞానమును పెంపొందించుకోవడం కొరకు ఈ గ్రంథాలయం ఎంతగానో ఉపయోగపడుతుందని ఈ సందర్భంగా ఆయనతెలియజేసారు.తన సొంత ఇంట్లో గ్రంధాల ఏర్పాటుచేసి అందరి మన్ననలనుపొందగలిగారు. అలాగే ఎవరైనా గ్రంథాలయం కొరకు పుస్తకాలు వితరణ చేయగలిగినవారు చేసినట్లయితే పాఠకులకు ఎంతగానో ఉపయోగపడుతుందని అమ్మ స్వచ్ఛ సంస్థ చైర్మన్ చౌక్కాకు సన్యాసి నాయుడు అన్నారు. మరింతగానో ఉపయోగపడే పుస్తకాలని జిల్లా గ్రంథాలయం ద్వారా తీసుకరావడానికి ఈ గ్రంథాలయం అభివృద్ధి చెందడానికి ఉపయోగపడే నిధుల్ని గ్రంథాలయ శాఖ ద్వారా తీసుకొని రావడానికి నాయందు కృషి చేస్తానని ఆయన తెలియజేశారు..ఈ కార్యక్రమంలో రెడ్డి రాజప్పల నాయుడు చౌక్కాకు శ్రీనివాసరావు పోడిపి రెడ్డి నారాయణమూర్తి రెడ్డి జగన్నాథం పొట్టునూరు శ్రీను గండి తవుడు ముమ్మిడి తాతారావు పలువురు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభిప్రాయం ప్రకారమే నా భవిష్యత్తు కార్యాచరణ..

నియోజకవర్గ యువనేత గొంప క్రిష్ణ

విశాలాంధ్ర-శృంగవరపుకోట: ప్రజాభిప్రాయం ప్రకారమే నా భవిష్యత్తు కార్యాచరణ ఉంటుందని, ఇందుకోసమే ఎస్.కోటలోని ఆకుల డిపో మైదానంలో ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నట్టు నియోజకవర్గ యువనేత గొంప క్రిష్ణ స్పష్టం చేశారు. శృంగవరపుకోట నియోజకవర్గ యువనేత గొంపక్రిష్ణ వారి నూతన పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసి భవిష్యత్ కార్యాచరణపై శనివారం చర్చించారు. అనంతరం గొంప క్రిష్ణ మాట్లాడుతూ మండల పార్టీ అధ్యక్షులతో హైదరాబాదులో ఇటీవలే లోకేష్ ను కలవడం జరిగిందన్నారు. నా సమస్యలతో పాటు నియోకవర్గంలో రెండు సంవత్సరాలుగా జరుగుతున్న పరిణామాలను, పరిస్థితులను లోకేష్ కు స్పష్టం చేశామని తెలియజేసారు. అయితే లోకేష్ తెలుగుదేశం పార్టీకి ఒక స్ట్రక్చర్ ఉంది, ఒక నిర్ణయం తీసికొన్నాం సపోర్ట్ చేయండని తమను రిక్వెస్ట్ చేసారన్నారు. రెండు సంవత్సరాలుగా పార్టీ కోసం తాము చేసిన శ్రమ, పడిన అనేక ఇబ్బందులు, పార్టీని పూర్తిగా ఏమి లేని స్థాయి నుంచి శృంగవరపుకోట నియోజకవర్గంలో ఒక స్థాయికి తీసికొచ్చాం అని వెల్లడించామని తెలిపారు. నాకు ప్రజలకు సేవ చేసే అవకాశం ఇచ్చి, నన్ను ఈ స్థాయికి తీసికొచ్చింది లోకేష్ అని గొంప క్రిష్ణ తెలిపారు. నేను నాయకుడిగా ఎదిగేందుకు ప్రజలు, మండల పార్టీ అధ్యక్షులు, నాయకులు దగ్గర నుంచి గ్రామ సర్పంచులు, యువత, మహిళలు, నిరుద్యోగులు ఇలా అందరి సహకారం ఉందన్నారు. భవిష్యత్తులో స్వతంత్రంగా నేను ఎలాంటి నిర్ణయం తీసుకోవాలన్నా ప్రజాభిప్రాయం తప్పనిసరి అన్నారు. పదవులు కోసమో.. లేకపోతే నాకు నేను ఎదుగుదల కోసం ఇక్కడకి రాలేదని గుర్తుచేశారు. నా ఎదుగుదల ఆశించిన వాడిని అయితే నేను ఎప్పుడో మీ మాట ఒప్పుకుని అన్ని రకాలుగా మీకు సహాయ సహకారాలు అందించేవాడినన్నారు. పార్టీ ఖచ్చితంగా నాకు అన్ని రకాల అవకాశాలు ఇస్తానని చెపుతోంది, కానీ నాకు కావాల్సింది నా అవకాశాలు కాదన్నారు. నాతో పాటు నడిచిన క్యాడర్ పరిస్థితి ఏంటి? నన్ను నమ్మి ఇంతవరకు ప్రయాణం చేసిన ఓటర్ పరిస్థితి ఏంటి? మహిళలు, యువకుల పరిస్థితి ఏంటి ? రానున్నరోజుల్లో నేను వాళ్ళకి ఏ విధంగా సహాయ సహకా రాలు అందించగలను? వాళ్ళు ఇబ్బందుల్లో ఉంటే ఏ రకంగా సహాయం పడగలను? అందుకని మీ అందరి అభిప్రాయాన్నే నేను ఖచ్చితంగా నూటికి నూటి శాతం గౌరవిస్తానని గొంప క్రిష్ణ చెప్పారు. ప్రజలు ఎలాంటి పుకారులు నమ్మకండని, మీ అభిప్రాయమే నా అభిప్రాయమని, నాకంటూ ఒక అభిప్రా యం లేదని వెల్లడించారు. మీరు ఏం చెప్తే నేను అది చేయడానికి సిద్ధంగా ఉన్నాను తప్పితే వేరే ఆలోచన లేదన్నారు. నా ఎదుగుదల కోసం నేను చూడటం లేదు. మీ అందరికీ ఏది మంచి అయితే అది నాకు ఇబ్బంది కరమైనా పర్వా లేదని, మీకు మేలు జరగాలన్నదే నా అభిమతం అని గొంప క్రిష్ణ వివరించారు.

- భారీ బహిరంగ సభను విజయవంతం చేయండి..

శృంగవరపుకోటలోని ఆకుల డిపో వద్ద ఆదివారం మధ్యాహ్నం 3గంటలకు నిర్వహించనున్న బహిరంగ సభలో అందరు పాల్గొని విజయవంతం చేయాలని గొంప క్రిష్ణ పిలుపునిచ్చారు. మీ అభిప్రాయాలే నాకు ముఖ్యమైనవని, నేను వాటిని గౌరవిస్తా.. అనుసరిస్తానని అని తెలిపారు. ఇంతవరకు నాకు సహకరించిన అందరికీ ధన్యవాదాలు తెలియజేసారు. మీతోటే నేను నాతో మీరని..ఇలా అందరం ఎస్.కోటలో కలిసి ప్రయాణం చేద్దాం అని గొంప క్రిష్ణ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో గౌరవల్లి రాము, రాయవరపు చంద్రశేఖర్, రెడ్డి పైడిబాబు, జుత్తాడ రామసత్యం, ఆడారి రమేష్, మాదిబోయిన మంగరాజు, ఆడారి ఉమా మహేశ్వరరావు, గనివాడ సన్యాసి నాయుడు, జగదీశ్, కోరుకొండ శ్రీనివాస్ రావు, నాయుడు, పాపులమ్మ ఉగ్గిన, మండా త్రినాథ్, కిలపర్తి హరి, శంకరావు పెదిరెడ్ల, వెంకటప్పారావు, సత్యనారాయణ, ఇందుకూరి శ్రీనిరాజు, బంగారునాయుడు, మోపాడ అప్పారావు, అక్కు నాయుడు, శివ, శృంగవరపుకోట నియోజకవర్గంలోని తెలుగుదేశం మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు పాల్గొన్నారు.

గ్రామాల్లోని విభేదాలపై మండల టీడీపీ నేతల దృష్టి

విజినిగిరిలో కొమ్మినేని చేరికతో మరింత బలం

విశాలాంధ్ర-జామి: మండలంలోని గజపతినగరం నియోజకవర్గం పరిదిలోని 12 పంచాయతీలలో టీడీపీ నేతల మద్య ఉన్న చిన్న విభేదాలను పరిష్కరించేందుకు మండల టీడీపీ నేతలు సన్నద్ధమయ్యారు. అందులో భాగంగా వర్గ విభేదాలు ఉన్న గ్రామాలను గుర్తించి ఆయా నేతలకు కబుర్లు అందించి భీమసింగిలోని పార్ట కార్యాలయంలో పంచాయతీ నిర్వహించారు. అందులో భాగంగా శనివారం విజినిగిరి పంచాయతీకి సంభందించి టీడీపీ నేతల మద్య విభేదాలపై చర్చించారు. గ్రామంలో గతంలో కొమ్మినేని శ్రీనివాసరావు అంతా తానై పార్టీని నడిపించేవారు. అప్పట్లో ఎమ్మెల్యే కె.ఎ.నాయుడుతో నప్పకపోవడంతో దూరంగా ఉన్నారు. అప్పటినుంచి గ్రామంలో పార్టీని తాత్రాజు అప్పారావు, సత్యనారాయణలు నడిపిస్తున్నారు. తాజాగా కొమ్మినేని తిరిగి సొంత గూటికి చేరుకున్నారు. కానీ నేతల మద్య సయోధ్య కుదరలేదు. దీంతో శనివారం ఇరువర్గాలను ఒకచోట పెట్టి ఇరువురు సమస్యలను తెలుసుకున్నారు. మండల పార్టీ అధ్యక్షుడు పోలిపర్తి స్వామినాయుడు, ప్రధాన కార్యదర్శులువర్రిరమణ, దనియాల పైడిరాజులతోపాటు ఇతర గ్రామాల పెద్దలు ఈపంచాయతీలో కూర్చున్నారు. ఇరువర్గాల మద్య సయోధ్య కుదరడంతో పాటు ఇకపై అంతా కలిసి పనిచేస్తామని ప్రతిజ్ఞ చేసారు. దీంతో మండల పార్టీ నేతలు సంతోషం వ్యక్తం చేసారు. ఇదే రీతిలో అన్నంరాజుపేటలోని పార్టీ నేతలమద్య రాజీ కుదర్చుడం జరుగుతుందని ధీమా వ్యక్తం చేసారు.

కొప్పల వెలమలకు రాజకీయ ప్రాధాన్యం కల్పించాలి

విజయనగరం ఎంపీ టికెట్ తమ వర్గానికే కేటాయించాలి

విశాలాంధ్ర-విజయనగరం రూరల్ : జిల్లాలో అత్యధికంగా ఓటు బ్యాంక్ కలిగి ఉన్న కొప్పుల వెలమ సామాజిక వర్గానికి రాజకీయ ప్రాధాన్యం కల్పించాలని కొప్పల వెలమ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కిలపర్తి పరదేశి నాయుడు డిమాండ్ చేశారు. శనివారం కొప్పల వెలమ సామాజిక భవనంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొప్పల వెలమ సామాజిక వర్గానికి రాజకీయంగా ప్రాధాన్యత కల్పించేందుకు అన్ని పార్టీలు ముందుకి రావాలని కోరారు. జిల్లాలో బొబ్బిలి అసెంబ్లీ స్థానాన్ని వెలమ సామాజిక వర్గానికి చెందిన సంబంగి వెంకట చిన్నప్పలనాయుడు కేటాయించడం పై హర్షం వ్యక్తం చేశారు.అలాగే విజయనగరం, గజపతినగరంలో కూడా తమ సామాజిక వర్గానికి చెందినవారికి టికెట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఎన్నో ఏళ్లుగా కొప్పుల వెలమ సామాజిక వర్గం రాజకీయంగా వివక్షకు గురవుతుందన్నారు. తెలుగుదేశం,జనసేన, బిజెపి ఉమ్మడి కూటమి కొప్పల వెలమలకు ఒక్క సీటు కూడా కేటాయించకపోవడం దారుణమన్నారు.

ప్రశాంత ఎన్నికల కోసం ప్రజలు సహకరించాలి

ఎస్సై కే లక్ష్మణరావు

విశాలాంధ్ర -బొండపల్లి: ప్రశాంత ఎన్నికలకు ప్రజలు సహకరించాలని బోండపల్లి ఎస్ఐ కె లక్ష్మణరావు కోరారు శుక్రవారం రాత్రి మండలంలోని నేలి వాడ గ్రామంలో ఎన్నికల నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పించారు నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్నికలపై శిక్షణ ను తనిఖీ చేసిన కలెక్టర్

విశాలాంధ్ర-గజపతినగరం : సార్వత్రిక ఎన్నికలపై పీవో ఏపీవోల పాత్ర కీలకమైనదని కలెక్టర్ నాగలక్ష్మి అన్నారు శనివారం గజపతి నగరం లోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో పిఓ లు ఏపీవోలకు జరుగుతున్న శిక్షణ కార్యక్రమాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సమస్యలను జటిలం చేయకుండా వ్యవహరించాలన్నారు ఈ సందర్భంగా వారికి పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. కార్యక్రమంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎంవీ సూర్యకల తాసిల్దార్ రమేష్ తదితరు పాల్గొన్నారు.

ఎన్నికలవేళ ప్రతి ఒక్కరూ సహనంతో నడుచుకోవాలి : వల్లంపూడి ఎస్సై కోనేటి రాజేష్



విశాలాంధ్ర-వేపాడ : వచ్చే సార్వత్రిక ఎన్నికలు నేపథ్యంలో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు సహనంతో నడుచుకోవాలని వల్లంపూడి ఎస్సై కోనేటి రాజేష్ కోరారు. మండలంలోని అరిగిపాలెం గ్రామంలో శనివారం ఆయన ఎన్నికల ప్రవర్తన నియమావళిపై ప్రజలకు అవగాహన చేపట్టారు. ఎన్నికల సజావుగా జరిగేందుకు ప్రజలు సహకరించాలని కోరారు. బైండోవర్ కేసులు కలిగిన వ్యక్తులు రాజకీయ గొడవలకు దూరంగా ఉండాలని కోరారు. ముఖ్యంగా విద్యార్థులు ఎన్నికల నేపథ్యంలో అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. కార్యక్రమంలో కానిస్టేబుల్ కనకరాజు, మహిళా కానిస్టేబుల్ సన్యాసమ్మ, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

దీర్ఘకాలిక వ్యాధులు, అంగవైకల్యం ఉన్న ఉపాధ్యాయులకు ఎన్నికల విధులనుండి మినహాయింపు ఇవ్వాలి : ఎస్టీయూ

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: దీర్ఘకాలిక వ్యాధులు అంగవైకల్యంతో ఇబ్బందులు పడుతున్న ఉపాధ్యాయులకు ఎన్నికల విధుల నుండి మినహాయింపు ఇవ్వాలని, ఎస్టీయు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కె జోగారావు, చిప్పాడ సూరిబాబు డిమాండ్ చేశారు. శనివారం స్థానిక అమర్ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రానున్న ఎన్నికల విధులు నేపథ్యంలో ఉపాధ్యాయులు హార్ట్ సర్జరీ, కిడ్నీ వ్యాధి సమస్యలు, క్యాన్సర్, వికలాంగ బాధితులకు, అలాగే బాలింతలకు, ప్రెగ్నెన్సీ తో ఉన్న మహిళలకు సిఎస్ఎస్ అనుమతితో విదేశాలకు వెళ్లే వారికి ఎన్నికల విధుల్లో మినహాయింపు ఇవ్వాలన్నారు. ఇప్పటికే ఈ విషయాన్ని జిల్లా అధికారులకు తెలిపామన్నారు. హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి సమస్యలను పరిష్కరించేందుకు ప్రయత్నం చేస్తామని అధికారులు హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ వి గోవిందరావు, జిల్లా ఉపాధ్యక్షులు ఎం మురళి, పి రామకృష్ణ, జిల్లా కార్యదర్శులు జి రవి, పి రమణ, బి ఈశ్వరరావు, ఉపాధ్యక్షులు ఎం ఏ స్వామి, బంగారయ్య తదితరులు పాల్గొన్నారు.

పార్టీని వీడిపోయినోళ్ళ జాతకాలు మనకు తెలియనివా ?

- అందరూ పార్టీ అభ్యర్థుల గెలుపే ధ్యేయంగా పని చేయండి
- మంత్రి బొత్స సత్యనారాయణ పిలుపు

విశాలాంధ్ర-శృంగవరపుకోట: పార్టీ వీడిపోయినోళ్ళ జాతకాలు మనకు తెలియనివా". అటువంటి వారి గురించి ఆలోచించి సమయం వృథా చేయకుండా అందరూ పార్టీ అభ్యర్థుల గెలుపే ధ్యేయంగా కష్టపడి పనిచేయాలని రాష్ట్ర మంత్రి బొత్స సత్యనారాయణ వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కొత్తవలసలోని ఎమ్మెల్యే కడుబండి క్యాంపు కార్యాలయం వద్ద వైఎస్సార్సీపీ వేపాడ మండల నాయకులు, నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో మంత్రి విస్తృత స్థాయి సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి బొత్స మాట్లాడుతూ పార్టీ నుండి పోయినోళ్ళు పోతారు..ఉన్నవాళ్లు ఉంటారు. పార్టీని వీడి పోయినోళ్ల కోసం ఇక్కడ మాట్లాడి వాళ్ళ విలువను పెంచకండని హితవుపలికారు. నా వల్లే అంతా జరిగిపోతుందని అనుకోవడం భ్రమ అంటూ ఎమ్మెల్సీ ఇందుకూరి వర్గాన్ని ఉద్దేశించి మంత్రి బొత్స సత్యనారాయణ ఈ వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చెప్పారంటే..చేస్తారంతే అనే విషయం అందరికీ తెలుసు కదా. సీఎం దృష్టిలో అందరూ సమానమేనన్నారు. పార్టీ కోసం కష్టించి పని చేశారు కాబట్టే ఆయనను గుర్తించి ఎమ్మెల్సీ పదవిని సీఎం ఇచ్చారని మంత్రి బొత్స గుర్తు చేశారు. అటువంటి వారు పార్టీకి ద్రోహం చేసినంత మాత్రాన ప్రజలు గుర్తించరనుకుంటే అది మన పొరపాటే. ఎన్నికలు కాబట్టి ఎవరి పార్టీ కోసం వారు కష్టించి పనిచేయడం సహజమని, సమయం వృథా చేయకుండా జగన్మోహన్ రెడ్డి గెలుపే ధ్యేయంగా కార్యకర్తలు, నాయకులు కలిసి సమన్వయంతో పని చేయాలని హితబోధ చేశారు. ఇక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి వెళ్లి గుర్తు చేయండి. అవినీతి రహిత పాలన కోసం మళ్లీ వైఎస్సార్సీపీ ప్రభుత్వ పాలనను తెచ్చుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. విశాఖపట్నం పరిపాలన రాజధాని అయితే ఉత్తరాంధ్ర అభివృద్ధి సాధ్యమవుతుందనే విషయాన్ని ప్రజలకు వివరించాలని, ఇంటి వద్దకే పాలన తెచ్చిన ప్రభుత్వ పనితీరును ప్రజలకు తెలపాలని నేతలకు సూచించారు. అలాగే పనిచేసే నాయకులకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సముచితమైన స్థానం కల్పిస్తారన్నారు. ఇక ఎమ్మెల్యేగా కడుబండి శ్రీనివాసరావు, విశాఖ ఎంపీగా బొత్స ఝాన్సీని ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి, వేయించి గెలిపించాలంటూ మంత్రి అభ్యర్థించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, నియోజకవర్గ పరిశీలకులు తైనాల విజయ కుమార్, ఎంపీపీలు దొగ్గ సత్యవంతుడు, నీలంశెట్టి గోపెమ్మ, గేదెల శ్రీనివాసరావు, వైసీపీ సీనియర్ నాయకులు గోరపల్లి శివ, గుమ్మడి సత్యనారాయణ, ఒబ్బిన నాయుడు, మూకల కస్తూరి తదితరులు పాల్గొన్నారు.

కిమిడి నాగార్జునకు తగు న్యాయం చేయాలి

టిడిపి అధిష్టానం తీసుకునే నిర్ణయంతో నాలుగు మండలాల్లో టిడిపి క్యాడర్ అసంతృప్తి

విశాలాంధ్ర -చీపురుపల్లి: చీపురుపల్లి నియోజకవర్గం ఇంచార్జ్ కిమిడి నాగార్జున 2019లో అసెంబ్లీ ఎన్నికల్లో నాగార్జున ఓడిపోవడంతో అప్పటి నుండి ఇప్పటివరకు ఓటమి పాఠాలు నేర్చుకొని. వైయస్సార్ పార్టీలో రెండోనేతగా ఉన్న బొత్స సత్యనారాయణను రాజకీయంగా తట్టుకొని, నిలచి చీపురుపల్లి నియోజకవర్గంలో కష్టకాలంలో తెలుగు తమ్ముళ్లకు చేదోడు వాదోడుగా ఉంటూ తెలుగుదేశం పార్టీని ఎంతో బలోపేతం చేయడం జరిగింది. చీపురుపల్లి నియోజకవర్గంలో తెలుగుతమ్ముళ్లలో వర్గరాజ కీయాలు ఉన్నప్పటికీ అందర్నీ కలుపుకొని ఒకే తాటికపై తీసుకురావడం కోసం ఎనలేని కృషిచేశారు. జూలై నెల 2023లో త్రిమూర్తుల రాజును కలుపుకొని నారా చంద్రబాబు తప్పనిసరిగా కిమిడిని గెలిపించాలని సూచిం చారు. 2024లో అసెంబ్లీ ఎన్నికలలో భాగంగా టిడిపి టికెట్ నాగార్జునకు రాకపోవడం గమనార్హం. టిడిపి అధిష్టానం తీసుకునే నిర్ణయాన్ని నాలుగు మండలాల్లో ఉన్న టిడిపి క్యాడర్ జీర్ణించలేకపోతున్నారు. కష్టపడే వారికి గుర్తింపు లేక తెలుగుతమ్ముళ్లకు టీడీపీ మీద తెలుగు తమ్ముళ్లకు అభద్రతా భావం ఏర్పడింది. దీనికి తోడు ఇతర జిల్లాల్లో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులకు ఆ జిల్లాలో తెలుగు తమ్ముళ్లు నమ్మకపోతే, వేరే జిల్లాలో ఉన్న తెలుగుతమ్ముళ్లు ఎలానమ్ముతారని కార్యకర్తల వాపోతున్నారు. విజయనగరం జిల్లాలో నాయకులు లేరా? ఎక్కడనిండో తీసుకొచ్చిన పార్టీ నాయకులకు పార్టీ క్యాడర్‌కి తాళాలు కొట్టాలా? మాకంటూ ఇష్టాలు, మనోభావాలు లేవా కార్యకర్తలు అంటున్నారు. ఇప్పటికైనా టిడిపి అధిష్టానం గుర్తించి. స్థానికంగా 10 సంవత్సరాలు ఉంటూ చీపురుపల్లి నియోజకవర్గ టిడిపి కృషికి ఎనలేని సేవచేశారు. కావున నియోజకవర్గ ప్రజానీకం ముక్తా కంఠంగా కిమిడి నాగార్జునకు టిడిపి అధిష్టానం గుర్తింపు ఇచ్చి తగు న్యాయంచేస్తారని కార్యకర్తలు కోరుచున్నారు.

జనసేన పార్టీ కూటమి ప్రయోజనాలే మాకు ప్రాధాన్యం

జనసేన రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి బాబు పాలూరు

విశాలాంధ్ర-బొబ్బిలి: బొబ్బిలి, పార్వతీపురం, కురుపాం, సాలూరు నియోజకవర్గాలలో మా జనసేన పార్టీ ప్రయాణాన్ని, మా జనసైనికుల పనితీరుని శంకిస్తూ ఎవరో కొంతమంది రాజకీయ బ్రోకర్లు చేస్తున్న తప్పుడు ప్రచారాలను ఖండిస్తున్నట్లు జనసేన పార్టీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి బాబు పాలూరు విలేకరులు తెలిపారు. శనివారం పట్టణం జనసేన పార్టీ కార్యాలయంలో బాబు పాలూరి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. జనసేన పార్టీ తరపున మా ఇన్నేళ్ల కష్టాన్ని ఎవరో స్వార్థపరులు వారి వ్యక్తిగత ప్రయోజనాల కోసం జనసేన పార్టీ మరియు కూటమి మనుగడకు దెబ్బ వాటిల్లేలా వ్యవహరిస్తే ఉపేక్షించేది లేదని, గుండెల నిండా జనసేన జెండాని నింపుకుని ఎగసిపడే కెరటాలలా పని చేస్తూ, ఓవైపు సేవా కార్యక్రమాలు మరోవైపు ప్రజా సమస్యలపై పోరాటాలు చేస్తున్న మా జనసేన నాయకులు, జనసైనికులు వీరమహిళల చిత్తశుద్ధిని శంకిస్తే మా జనసేన మరియు కూటమి నుంచి తీవ్రమైన ప్రతిఘటన ఉంటుందని హెచ్చరించారు. ఎవరు ఎన్ని అడ్డం కులు సృష్టించినా, కుయుక్తులు పన్నినా మా జనసేన పార్టీని బొబ్బిలి మా ఈ ప్రాంతంలో ఉన్న నియోజకవర్గాలలో జనసేన పార్టీని చాలా బలంగా నిర్మాణం చేస్తూనే మా కూటమి అభ్యర్థుల గెలుపు కోసం అహర్నిశలు శ్రమించి పవన్ కళ్యాణ్ ఆశయాలను నెరవే రుస్తామని తెలియ జేసారు. జనసేన అధిష్టానంకి ఇక్కడి రాజకీయ పరిణామాలన్నిటినీ ఎప్పటికప్పుడు తెలియజేస్తున్నామని, పార్టీ నుంచి రాబోయే సూచనలు మేరకు మళ్లీ మీడియా ముఖంగా మరింత స్పష్టంగా కూటమి ఆశయాలకు దెబ్బ వాటిల్లేలా జరుగుతున్న ఇక్కడి రాజకీయ కుట్రలు గురుంచి తెలియజేస్తామని అన్నారు.

ఇంధన శక్తి పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

ఆదర్శ పాఠశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ రమణమూర్తి

విశాలాంధ్ర-వేపాడ: ప్రస్తుతం పర్యావరణంలో మార్పులు సంభవిస్తున్న తరుణంలో సహజ వనరులు తగ్గుముఖం పడుతున్నందున ఇందన శక్తి పరిరక్షించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆదర్శ పాఠశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ సిహెచ్ రమణమూర్తి అన్నారు. మండల కేంద్రమైన వేపాడ శివారు బక్కు నాయుడుపేటలో గల ఆదర్శ పాఠశాలలో విద్యార్థులతో ఇంధనశక్తి పరిరక్షణపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ఆర్థిక ప్రగతికి ప్రధాన మూలమైన ఇంధన శక్తిని ఆదా చేయాలని సూచించారు. విద్యార్థులు ప్రాథమిక దశనుండే ఇందన శక్తిని ఆదా చేయడం అలవాటు చేసుకోవాలని,అవసరం మేరకే వాహనాలను విద్యుత్తు ఉపయోగించు కోవాలని సూచించారు.అనంతరం ఇంధన శక్తి పరిరక్షణ ఫ్లెక్సీ ప్లకార్డులతో రాయుడు పేట గ్రామంలో ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం పాఠశాలలో ఇంధనశక్తి పరిరక్షణపై క్విజ్ పోటీలు, వ్యచరచణ వక్తృత్వ పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు.

నాగార్జున కంటతడి

చీపురుపల్లి టికెట్ ఇవ్వకుండా మొండిచేయి చూపిన టీడీపీ
దయచేసి యువత రాజకీయాల్లోకి రావద్దు
మీ కలలను మధ్యలోనే చిదిమేస్తారు..
కిమిడి నాగార్జున భావోద్వేగం
అభిమానుల ప్రేమాభిమానాల వల్లే ఇప్పటి వరకూ ఉన్నా...
కష్టకాలంలో నా వెన్నంటే ఉన్నారు...

విశాలాంధ్ర-చీపురుపల్లి: తెలుగుదేశం పార్టీ టికెట్ల కేటాయింపులో అన్యాయానికి గురైన చీపురుపల్లి నియోజకవర్గ నేత కిమిడి నాగార్జున కంటతడి పెట్టుకున్నారు. కళ్లలో నుంచి తన్నుకొస్తున్న దుఖా?న్ని దిగమింగుకుంటూ నాయకులు, కార్యకర్తలనుద్దేశించి భావోద్వేగంగా ప్రసంగించారు. చీపురుపల్లి టీడీపీ టికెట్ కళా వెంకటరావుకు అధిష్టానం కేటాయించిన విషయయం విదితమే. అక్కడి టికెట్‌పైనే ఆశలు పెట్టుకుని, తన ఉద్యోగ జీవితాన్ని సైతం వదులుకున్న నాగార్జున.. ఈ పరిణామాలతో తీవ్ర మనస్తాపానికి లోనయ్యారు. శనివారం తనకు మద్దతు తెలిపేందుకు వచ్చిన నాలుగు మండలాల నాయకులు, కార్యకర్తలనుద్దేశించి మాట్లాడుతూ ఒక్కసారిగా కంటతడి పెట్టుకున్నారు. ఈ సందర్భంగా తాను ఒక్కటే కోరుకుంటానని..యువత ఎవరూ రాజకీయాల్లోకి రావద్దని పిలుపునిచ్చారు. "వివిధ సందర్భాల్లో వింటాం. కళాశాలల్లో, సభల్లో పదేపదే మాట్లాడుతుంటారు.యువత అంతా రాజకీయాల్లోకి రావాలని చెబుతుంటారు. చదువుకున్న యువత రాజకీయాల్లోకి వస్తే సమాజం బాగుపడుతుందని అందరూ మనల్ని రెచ్చగొడుతూ ఉంటారు. మనం ఆ మాటల్ని నమ్మి ఏదో చేద్దామన్న ఆశతో ఇక్కడి వరకు వస్తాం. నేనూ అలానే వచ్చి నా జీవితాన్ని నాశనం చేసుకున్నాను. ఇక్కడ మీ ఆలోచనలు ఎవరికీ అవసరం లేదు.. మీరు కలలుగంటున్న అభివృద్ధి అవసరం లేదు.. సమాజాన్ని బాగు చేద్దామంటూ ఆ బాధ్యతను మీ భుజస్కంధాలపై వేసుకోవద్దు. మీకు అవకాశం ఉంటే సోషల్ మీడియా ఫాలో అవ్వండి. ఏమేం జరుగుతున్నాయో కామెంట్లు పెట్టండి. ఎప్పుడో ఓ సారి ఊరికి రండి. దేనికైనా సహాయం అందించండి అంతాగానీ రాజకీయాల్లోకి వచ్చి మీ జీవితాలను నాశనం చేసుకోవద్దు" అని నాగార్జున అన్నారు. తన జీవితం నాశనమైందని.. అందుకోసం ఎవరి మీద ఆరోపణలూ చేయనన్నారు. తాను గెలుపోటముల కోసం ఆలోచించే వ్యక్తిని కాదని స్పష్టం చేశారు. "ఎన్నికల తర్వాత ఆ రోజే వెళ్లిపోదామనుకున్నా. మీరంతా ఆపారు. నావెంట ఉంటామన్నారు. కష్టపడదామన్నారు. ఐదేళ్లు కష్టపడ్డాం. నా మీద పెట్టిన బాధ్యతను నిర్వర్తించా. కర్తవ్య ధర్మమే అన్నింటి కంటే ముఖ్యమని నమ్మా.. చివరికి కష్టపడిన వారికి సీట్లు రావు... ఎన్నికలకు రెండు, మూడు నెలలు ముందు ఏద్కైనా జరగొచ్చు అని తెలుసుకోలేకపోయా.. మొదటి నుంచి చంద్రబాబునాయుడు వెన్నంటే ఉన్నా.. ఆయన ఏం చెబితే అది చేశా.. నాకు తెలిసి నేను ఏ తప్పూ చేయలేదు.. నా జీవితం మీరు చూపించిన ప్రేమాదరాభిమానాల వల్లే. అది మీరు చూపించకుండా ఉంటే నేను ఆ రోజు వెళ్లిపోయేవాడినేమో. మీరు చూపించకుండా ఉంటే ఇంత కష్టపడేవాడిని కాదేమో.." అంటూ నాగార్జున ఒక్కసారిగా కన్నీటిపర్యంతమయ్యారు. ఇది కూడా మంచికే జరిగిందని.. తనకు ఇంత ప్రేమాభిమానాలు లభించాయని తెలిపారు. కార్యక్రమంలో నాలుగు మండలాలు నాయకులు రౌతు కామునాయుడు, పైల బలరాం, వెన్నె సన్యాసి నాయుడు, దన్నాన రామ చంద్రుడు,తాడ్డే సన్యాసి నాయుడు,సారేపాక సురేష్ బాబు,చనమాల మహేశ్వర రావు,ముల్లు రమణ,మహంతి అప్పలనాయుడు,రెడ్డి గోవింద,గవిడి నాగరాజు, మండల చంటి,అరతి సాహు, సంచాన సన్యాసి నాయుడు, నాలుగు మండలాలు సర్పంచ్లు, మాజీ ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

శ్రీనివాస కాలనీలో పెరిగిన కుక్కల బెడదను నివారించాలి..

విశాలాంధ్ర-శృంగవరపుకోట: శ్రీనివాస కాలనీలో పెరిగిపోయిన కుక్కల బెడదను నివారించాలని పాఠశాల కమిటీ మాజీ చైర్మన్ శీరాపు శ్రీనివాసరావు మేజరు పంచాయతీ అధికారులకు విజ్ఞప్తి చేశారు. పంచాయతీ అధికారులను శీరాపు శ్రీనివాసరావు శనివారం కలిసిన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 27వ తేదీ రాత్రి 9.30గంటల సమయంలో మా ఇంటి బయటకు వచ్చి రోడ్డుపై నిల్చున్న మా మనవడు అంజూరు శ్యామ్ సౌర్య(6) ను కుక్కల మంద దాడి చేసే క్రమంలో ఏడుస్తూ పరుగు తీస్తుండగా లక్ష్మణరావు అనే జ్యుయలర్స్ వ్యాపారి అడ్డుకుని కుక్కలను బెదర గొట్టడంతో చిన్నారి సౌర్య ప్రాణాలు దక్కాయని స్పష్టం చేశారు. కుక్కలు భారీగా పెరిగిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. పట్టపగలే ఇటీవల స్కూల్ నుండి ఇంటికి వస్తున్న ఇద్దరు చిన్నారులను కుక్కలు తీవ్రంగా గాయపర్చటంతో 10రోజుల పాటు చికిత్స తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని వాపోయారు. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు పట్టణంలో తీవ్రంగా పెరిగిన కుక్కలు బెడదను నివారించాలని కోరారు.

'బాబు చెంతకి... బ్రహ్మణాస్త్రం' ఇంటింటి ప్రచారం

విశాలాంధ్ర -విజయనగరం అర్బన్: విజయనగరం పట్టణం 9వ మరియు 10వ డివిజన్ లలో శనివారం తెలుగుదేశం బ్రాహ్మణ కమిటీ నాయకులు "బాబు చెంతకి... బ్రహ్మణాస్త్రం" కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి బ్రాహ్మణులపై దాడులు, హిందూ దేవాలయాలపై దాడులు మరియు బ్రాహ్మణ కార్పొరేషన్ నిర్వీర్యం చేయటం ఇలా అన్ని విధాలుగా బ్రాహ్మణ జాతికి తీవ్రమైన అన్యాయం చేసిన వైకాపా ప్రభుత్వాన్ని గద్దె దింపాలన్నారు. బ్రాహ్మణులకు న్యాయం జరగాలంటే నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని, అందుచేత సైకిల్ గుర్తుకు ఓటు వేసి తెదేపా-జనసేన-బీజేపీ విజయనగరం శాసనసభ ఉమ్మడి అభ్యర్థి పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు ని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పేరి రామయ్య పంతులు, ద్వాదశి వేణు, వడ్లమానిసభద్ర, వడ్లమాని శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసును విచారించిన డిఎస్పీ గోవిందరావు

విశాలాంధ్ర-వేపాడ : మండలంలోని అరిగిపాలెం గ్రామంలో జనవరి 22వ తేదీన జరిగిన చుక్కమాంబ తీర్థ మహోత్సవంలో అరిగిపాలెం గ్రామానికి చెందిన ఎస్సీ కులస్థులపై అదే గ్రామానికి చెందిన కొంతమంది బీసీ కులస్తులు దాడి చేశారని వల్లంపూడి పోలీస్ స్టేషన్లో కేసు నమోదైంది.ఈ నేపథ్యంలో డిఎస్పి గోవిందరావు శనివారం సాయంత్రం గ్రామంలో కేసుకు సంబంధించి విచారణ చేపట్టారు. విచారణలో ఎస్సై రాజేష్,పోలీసు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

మీ సేవకురాలిని : లోకం మాధవి

విశాలాంధ్ర -భోగాపురం: నెల్లిమర్ల నియోజకవర్గ ప్రజలందరికి నేను సేవకురాలినని కూటమి అభ్యర్థి లోకం మాధవి అన్నారు. మండలంలోని భోగాపురం పంచాయతీకి మధుర గ్రామాలు లో ఆమె ఎన్నికల ప్రచారం శనివారం నిర్వహించారు. సుందరవు పేట , సి హెచ్ గొల్లపేట , అప్పన్నపేట గ్రామాలలో జన విజయ యాత్ర సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి ఆమె విజయానికి కృషి చేయాలని గాజు గ్లాసు గుర్తుకి ఓటు వేసి నియోజకవర్గంలో ప్రజాపాలనికి శ్రీకారం చుట్టాలని అన్నారు. గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రం అథోగతి పాలైందని, ఉద్యోగాలు లేక యువత వలసలు వెళుతున్నారని అన్నారు. యువత గంజాయి మత్తుకి బానిసలుగా మారారని, వారి భవిష్యత్తు గురించి ఆందోళన ఉందని ఆవేదన చెందారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో పెట్టేందుకు తనకి ఒక్క అవకాశం ఇచ్చి గెలిపించాలని కోరారు. నియోజకవర్గంలో పరిశ్రమలు తెచ్చి ప్రతి యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించే బాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చారు.అలాగే నియోజకవర్గంలో గత 5ఏళ్లగా ఎటువంటి అభివృద్ధి జరగలేదు అని, తాను నాయకురాలి గా కాకుండా ఓ సేవకురాలి గా వస్తున్నానని తెలిపారు.ఈ కార్యక్రమంలో వరుపుల సుధాకర్, మైలపల్లి అప్పలకొండ, పల్లంట్ల శ్రీనివాసరావు, గుండపు సూరిబాబు, పల్ల శ్రీనివాసరావు, పల్ల రాంబాబు, పల్లంట్ల జగదీష్, వందనాల రమణ, పవన్, త్రినాథ్, నవీన్, వెంకటేష్ జనసైనికులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

విశాలాంధ్ర-దత్తిరాజేరు: కోమటిపల్లి మరడాం గ్రామాల మధ్యలో జాతీయ రహదారిపై శనివారం తెల్లవారు జామున గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే చుక్కపేట గ్రామానికి చెందిన కొలుసు ఈశ్వరరావు (37) కుంటినవలస గ్రామం నుండి చుక్కపేట వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగిందని పోలీస్ లు తెలిపారు .ఇతనికి భార్య వెంకటలక్ష్మి,ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. పెదమానాపురం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పోలింగ్ రోజు టైమ్ మేనేజ్‌మెంట్ ముఖ్యం

-చిన్న పొరపాటు కూడా జరగకూడదు -కలెక్టర్ నాగలక్ష్మి

విశాలాంధ్ర-బొబ్బిలి: ఎన్నిక జరిగే రోజు టైమ్ మేనేజ్‌మెంట్ చాలా ముఖ్యమని, ఉదయం నుంచే పోలింగ్ ప్రక్రియ వేగంగా జరిగిలా ఎన్నికల సిబ్బంది చూడాలని కలెక్టర్ నాగలక్ష్మి అన్నారు. ఒక్క తప్పు కూడా దొర్లకుండా, ఎటువంటి పొరపాటు చేయకుండా ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయాలని, ఎక్కడా రీపోల్‌కు అవకాశం ఇవ్వకూడదని ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియ, విధులు, ఈవిఎంలు, వివి ప్యాట్ల పనితీరుపై పిఓలతోపాటు ఏపివోలు కూడా సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. బొబ్బిలి, గజపతినగరం నియోజకవర్గాల్లోని ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు అయా నియోజకవర్గ కేంద్రాల్లో శనివారం శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్నికల ప్రక్రియ, ఈవీఎంల పనితీరు, పివోలు, ఏపివోల విధులు, బాధ్యతలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఎన్నికల కమిషన్ రూపొందించిన వీడియోను ప్రదర్శించి అవగాహన కల్పించారు. ఈ శిక్షణా కార్యక్రమాలను కలెక్టర్ నాగలక్ష్మి పరిశీలించారు. శిక్షణ తీరును, పిఓలు, ఏపిఓల అవగాహనా స్థాయిని పరీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల కమిషన్ ఆదేశాలను తూచ తప్పకుండా పాటించాలని అన్నారు. గత ఎన్నికలతో పోలిస్తే, ఈ సారి కొన్ని నిబంధనలు మారాయని, వాటిని దృష్టిలో ఉంచుకొని విధులు నిర్వహించాలని సూచించారు. పిఓలకు అందరి విధులపైనా అవగాహన ఉండాలన్నారు. రీ పోలింగ్ కు ఎక్కడా అవకాశం ఇవ్వకూడదని, ఎట్టి పరిస్థితి లోనూ తప్పులు, పొరపాట్లు జరగకూడదని స్పష్టం చేశారు. ఏమాత్రం పొరపాటు జరిగినా కఠిన చర్యలు ఉంటాయన్నారు. ఉదయం నుంచే వీలైనంత వరకు వేగంగా పోలింగ్ ప్రక్రియ జరపాలని సూచించారు. నెమ్మదిగా జరిగితే, ఆ తరువాత పలు సమస్యలు వస్తాయని, ప్రక్రియ ముగియడానికి కూడా ఆలస్యం అవుతుందని చెప్పారు. ఒక ఓటరు పోడియంలోకి వెళ్లి ఓటు వేయడానికి సుమారు 7 సెకండ్లు పడుతుందని, దానిని దృష్టిలో ఉంచుకొని ఇతర వనులను పూర్తి చేయాలని సూచించారు. ప్రతిచోటా పోలింగ్ కి 90 నిమిషాల ముందే తప్పనిసరిగా మాక్ పోల్ నిర్వహించాలని చెప్పారు. మాక్ పోల్ అనంతరం ఈవిఎంలు డిలీట్ చేయాలని, వివి ప్యాట్లు ఖాళీ చేసి సీల్ చేయాలని సూచించారు. ప్రతిచోటా మాక్ పోల్ నిర్వహణ తప్పనిసరి అని, అది జరగకపోతే పోలింగ్ రద్దయ్యే అవకాశం ఉందని స్పష్టం చేశారు. ఉదయం 5.45 కల్లా మాక్ పోలింగ్ పూర్తి కావాలని ఆదేశించారు. ప్రతీ పోలింగ్ కేంద్రానికి పిఓతోపాటు మరో నలుగురు సిబ్బందిని కేటాయిస్తామన్నారు. ఎక్కువ మంది ఓటర్లు ఉన్నచోట మాత్రమే అదనంగా మరొకరిని కేటాయించడం జరుగుతుందని తెలిపారు. కేవలం ప్రభుత్వ శాశ్వత ఉద్యోగులను మాత్రమే ఎన్నికల విధులకు వినియోగిస్తామని, కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ సిబ్బందిని నియమించబోమని చెప్పారు. పోలింగ్ ఏజెంట్లుగా ఉద్యోగులు, వాలంటీర్లు ఉండకూడదని చెప్పారు. సర్పంచులు, కౌన్సిలర్లు, కార్పొరేటర్లు, వార్డు సభ్యులు పోలింగ్ ఏజెంట్లుగా ఉండొచ్చని, అయితే ఆ నియోజకవర్గ పరిధిలోనే వారి ఓటు ఉండాలని సూచించారు. విధి నిర్వహణ సమయంలో హ్యాండ్ బుక్, చేయాల్సిన, చేయకూడని జాబితా, చెక్ లిస్ట్ లను తమతో పాటు ఉంచుకోవాలన్నారు. ముందు రోజు రాత్రే తప్పనిసరిగా పోలింగ్ కేంద్రానికి చేరుకోవాలని, ఉదయం 5.30 కే మాక్ పోల్ జరుగుతుంది కాబట్టి, ముందురోజు రాత్రే బూత్ లో ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని సూచించారు. అందరికీ మొత్తం మూడు విడతల్లో శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. పిఓలు ఫారం 17 సి, పిఓ డైరీ, పిఓ రిపోర్ట్, పిఓ డిక్లరేషన్ లను తప్పులు లేకుండా, ఖచ్చితమైన వివరాలతో నింపాలని కోరారు. ఛాలెంజ్ ఓటు, టెండరు ఓటు గురించి కలెక్టర్ వివరించారు. శిక్షణా కార్యక్రమాల్లో అసిస్టెంట్ కలెక్టర్ సహదిత్ వెంకట త్రివినాగ్, ఆర్డిఓలు బి.సాయిశ్రీ, ఎంవి సూర్యకళ, తహశీల్దార్లు, మాస్టర్ ట్రైనర్లు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.